# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 215 | హైదరాబాద్ | సోమవారం | 18- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


# వాహన కొనుగోలు దారులకు
# గుడ్ న్యూస్



- విద్యుత్ ఆధారిత వాహనాలకు సంబంధించిన కొత్త పాలసీకి రూపకల్పన
- ఈవీలకు 100 శాతం పన్ను మినహాయింపు
- రిజిస్ట్రేషన్ ఫీజు కూడా మినహాయింపు ఉంటుంది
- వెల్లడించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఇస్తున్నట్లు రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. దీని ద్వారా వాహనదారులకు ఏడాదికి సుమారు రూ. లక్ష మిగులుతుందన్నారు. తెలంగాణలో రేపటి నుంచి కొత్త ఈవీ పాలసీ వస్తుందని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని కాలుష్య రహితంగా మిగతా 2లో...

## ప్రధాని మోడీకి నైజీరియా రెండో అత్యున్నత పురస్కారం



**హైదరాబాద్ నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

ప్రధాని నరేంద్ర మోడీ కి మరో దేశ అత్యున్నత పురస్కారం లభించింది. నైజీరియా దేశ రెండో అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ నైజర్ తో మోడీని సత్కరించారు. మోడీ తన మూడు దేశాల అధికారిక పర్యటనలో భాగంగా ప్రస్తుతం నైజీరియాలోనే మిగతా 2లో...

మణిపూర్‌లో తాజా హింసాకాండపై

## అమిత్‌షా సమీక్ష


2 లో

## గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతం..

- ఆలస్యంగా వచ్చిన వారిని అనుమతించని అధికారులు



**భువనగిరి నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

జిల్లాలో గ్రూప్-3 మొదటి స్టేషన్ పరీక్షలు ఉదయం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. అభ్యర్థులు సమయానికి ముందే పరీక్షా కేంద్రానికి హాజరయ్యారు. జిల్లావ్యాప్తంగా . 66పరీక్షా కేంద్రాలో, 22 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్ పర్య వేక్షణలో గ్రూప్ 3 పరీక్షలు కొనసాగాయి . హాల్ టికెట్లతో వచ్చిన అభ్యర్థులను క్షుణ్ణం గా తనిఖీ చేసిన తర్వాతనే లోనికి పంపించారు. పరీక్షా మిగతా 2లో..

జారండ్ ఎన్నికల పచారంలో

## పాల్గొన్న భట్టి విక్రమార్క


2 లో

## డిసెంబరులో బీజేపీ పాదయాత్రలు



**హైదరాబాద్ నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సలు జరుపుతుండగా.. మరోవైపు కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీజేపీ సిద్ధం మిగతా 2లో..

ఢిల్లీ రవాణా శాఖ

## మంత్రి రాజీనామా?



**న్యూ ఢిల్లీ నవంబర్ 17(ప్రజాక్షేత్రం):**

ఢిల్లీ రవాణా శాఖ మంత్రి కైలాష్ గహ్లోత్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి మిగతా 2లో...

నేడు సంగారెడ్డి జైలుకు

## ఈటల,డీకే అరుణ



**హైదరాబాద్ నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన లగచర్ల ఘటన గురించి తెలిసిందే. ఫార్మా కంపెనీలకు భూమి కేటాయించేందుకు వికారాబాద్ జిల్లాలోని లగచర్లలో ప్రజాభిప్రాయ మిగతా 2లో...

తెలంగాణకు ఒక్కరు కాదు

## ఇద్దరు సీఎంలు

- తెలంగాణకు రేవంత్, కేటీఆర్ ఇద్దరు సీఎంలు అన్న బండి సంజయ్
- కేటీఆర్ నటన చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు
- కేటీఆర్‌కు తెలియకుండానే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా?
- కేంద్రమంత్రి బండి సంజయ్



తెలంగాణ సచివాలయం ప్రధాన గేట్లు,

## రోడ్లలో కీలక మార్పులు

**హైదరాబాద్ నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**



సచివాలయం ప్రధాన గేట్లు, రోడ్లలో కీలక మార్పులు చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం తూర్పు వైపు ఉన్న మిగతా 2లో..

## ఎయిర్ పోర్టు భూ సేకరణకు లైన్

**వరంగల్ నవంబర్ 17(ప్రజాక్షేత్రం):**

మామునూరు విమానాశ్రయం నిర్మాణాంశంలో కీలక ముందడుగు పడింది. విమనాశ్రయానికి అవసరమైన భూమిని సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను కేటాయింపు నిధులను మంజూరు చేసింది. మామునూరు విమానాశ్రాయ నిర్మాణాన్ని స్వయంగా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మిగతా 2లో..



ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
సోమవారం 18 నవంబర్ 2024

## సాక్ష్యాధారాలతో నిరూపిస్తే

# శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా..

- సవాల్ లో ఓడితే రాజకీయాలనుంచి తపుకుంటావా: రాజయ్య..
- బీజెపీ ప్రభుత్వం ఏనాడూ వ్యవసాయాన్ని పట్టించుకోలే..
- అవినీతి అక్రమాలకు పుట్ట కల్వకుంట్ల కుటుంబం
- ప్రజాపాలన విజయోత్సవకు తరలి రావాలి
- మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘనపూర్ నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

తన ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదని, పార్టీ మారిందని, త్వరలోనే ఉపఎన్నిక వస్తుందని.. పోటీ చేస్తాం.. గెలుస్తామనే ఆశలు పెట్టుకోవడం రాజకీయాల్లో తప్పేమీ కాదని, ఉపఎన్నిక దాకా అవసరమా..? అధికారాన్ని ఉపయోగించి ఎక్కడైనా అటవీ భూములు, రైతుల భూముల్ని లాక్కుని, కబ్జా చేసినట్లుగా సాక్ష్యాధారాలతో నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా.. శాశ్వతంగా రాజకీయాలనుంచి తప్పుకుంటానని సోదరుడు రాజయ్యకు సవాల్ చేస్తూ.. అవకాశమిస్తున్నానని, లేదంటే ఆయన ఎమ్మెల్యేగా వుండి, దళితబంధు ఏరకంగా అమ్ముకున్నారో.. నియోజక వర్గ ప్రజలందరికీ తెలుసునని, నీ చేతిలో మోసపోయిన, దగాపడ్డ వందమంది దళితబిడ్డల్ని ప్రజల ముందు ప్రవేశపెడతానని, ప్రజా నిర్ణయం కట్టుబడి, మనిషన్నవాడవైతే రాజకీయాలనుంచి తప్పుకుంటావాని, ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. తమకు ధరణి పట్టాలున్నాయని, రైతుబంధు వస్తుందని, అటవీ అధికారులు తమను వ్యవసాయం చేయనీయడం లేదని, ధర్మసాగర్ మండలం దేవునూరు రైతులు తనకు వచ్చి చెబితే, ఉన్నతాధికారులతో సమీక్షించి రైతులకు న్యాయం చేయాలని చెప్పానన్నారు. 30ఏళ్ల రాజకీయ చరిత్రలో ఒక్క ఎకరం కూడా భూకబ్జాకు పాల్పడలేదని తనపై నీచపు, అవినీతి ఆరోపణలు చేసే వారికి చివరిగా అవకాశం ఇస్తున్నానని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎక్కడైనా భూకబ్జాలుచేశాడనో ..బెదిరింపులకు పాల్పడో ..తన కుటుంబ సభ్యులపై భూముల్ని నమోదు చేసుకున్న సాక్షాలతో బయటపెడితే బాధ్యత వహిస్తానని, కానీ చౌకబారు విమర్శలు చేస్తే ఇకనుంచి పట్టించుకోనని తేల్చి చెప్పారు. అధికారమంతా కల్వకుంట్ల కుటుంబం నిరంకుశ పాలనతో, రాష్ట్రంలో వ్యవస్థలన్నిటినీ నాశనం చేశారని, రాష్ట్ర వనరులను దోచుకున్నారని, ప్రస్తుతం ఆకుటుంబంలో ప్రతీ ఒక్కరు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ కేసులు, జైలు పాలవుతున్నారని అన్నారు. లిక్కర్ కుంభకోణంలో కేంద్రంలోని బిజెపి కవితపై కేసు నమోదు చేసి, జైలుకు వెళ్లొచ్చిందని, బిజెపిని విమర్శించకుండా కెసిఆర్, కేటీఆర్ ఎందుకు భయపడుతూ మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. పదేపదే జైలుకు వెళ్లడానికి సిద్ధమంటున్న కేటీఆర్ అధికారాన్ని అడ్డుపెట్టుకొని, పదేండ్ల కాలంలో విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి, అధికార దుర్వినియోగంతో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా ప్రజల్లోకి వస్తుంటే, మరిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై విపరీతంగా దాడి చేస్తున్నారన్నారు. కెసిఆర్, హరీష్ రావులకు కాళేశ్వరంపై జరిగిన అవకతవకలపై నోటీసులు వచ్చాయని ప్రాజెక్టులో ఏంజరిగిందనేది త్వరలోనే బయటపడుతుందన్నారు. కష్టపడి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏడాద కాకముందే విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్, బిజెపి కుట్రని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తాను అవకాశవాదినని, బీఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లోకి వచ్చారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేండ్లుగా కల్వకుంట్ల కుటుంబం



చేసిన అవినీతి కార్యక్రమాలు తనకు తెలుసునని, ధరణి అడ్డుపెట్టుకొని వందల ఎకరాల భూమిని మహానగరంలో ఆక్రమించుకున్నారని, ఏనాడైనా పాపం పండితుందని, కోర్టు, జైళ్ల చుట్టూ తిరగాల్సివస్తుందని, ఆ సమయంలో వారితో తిరిగి ఆపెంట రాసుకోవడానికి ఇష్టంలేకనే బయటకొచ్చానని స్పష్టం చేశారు. కడియం శ్రీహరిని వందకోట్లు కాదు.. వెయ్యి కోట్లు పెట్టినా కొనే మగాడు ఈ భూమి మీద పుట్టలేదని, చౌకబారు మాటలు మానుకోవాలన్నారు. ఈమధ్య కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవులు పొందిన వారినుంచి ఒకచాయ్ తీసుకున్నానో అడగండన్నారు. రాజకీయ చరిత్రలో తాను పదవులకు డబ్బు తీసుకునేతంటి స్థాయికి దిగజారలేదని చెప్పారు. నియోజకవర్గాభివృద్ధి చేయాలని మరొక్కసారి కడియం మార్కు చూపించాలని తపనతో పని చేస్తున్నానన్నారు. ఏడాది పాలనలో 23లక్షల మంది రైతుల రుణమాఫీ చేశారని, నెలన్నరలోపే మరో 13వేల కోట్లు రైతు రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. దేశ చరిత్రలో ఏప్రభుత్వమైనా చేసిందాని.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. బిజెపి ప్రభుత్వం వ్యవసాయాన్ని పట్టించుకోకపోగా, అడ్డుపడుతూ రుణమాఫీ సరైంది కాదంటున్నారని చెప్పారు. ప్రజలకు బిజెపి చేస్తున్న మోసాలపై కాంగ్రెస్ శ్రేణులు స్పందించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని రిజర్వేషన్, అర్హతలను బట్టి ప్రజాప్రతినిధులుగా చేసుకునే బాధ్యత తనపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 10ప్రతిపాదనలు చేస్తే ఆరు మంజూరు దశలో ఉన్నాయని, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్, వంద పడకల ఆసుపత్రి, మున్సిపాలిటీగా ఘనపూర్ కేంద్రాన్ని అప్ గ్రేడ్, డిగ్రీ కళాశాల, డివిజన్ కేంద్రంలో 22 కార్యాలయాల సముదాయం, సాగునీటి రంగంలో నవాబుపేట కాలువ, నష్కల్ నుంచి జాఫర్గడ్ మీదుగా పాలకుర్తి వెళ్లే కాలువ, మల్లన గండి, అశ్వరావుపల్లి ఎత్తిపోతల పథకంతో కాలువల పునరుద్ధరణ, చిలుపూరు, కొత్త మండలాల్లో ప్రజాసౌలభ్య పరిపాలన కార్యాలయాల ఏర్పాట్లు త్వరలోనే చేస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తే, పేద, దళితకుటుంబాలు ఎక్కువగా ఉన్న ప్రాంతమని, సీఎంను కోరగా అదనంగా 2500 ఇండ్లు ఇస్తామని, మొత్తంగా 6000 ఇందిరమ్మ ఇళ్లు నియోజక వర్గానికి రానున్నవని, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సోమవారం వరంగల్ సభకు సీఎం రేవంత్ రెడ్డి రానున్న క్రమంలో నియోజక వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు ఒక్కరు కాదు

# ఇద్దరు సీఎంలు

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ రెండూ కలిసి నాటకాలు చేస్తున్నాయని, కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాళేశ్వరం కుంభకోణం, ఫోన్ ట్యాపిం గ్, ధరణి కుంభకోణాల్లో బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేస్తామని కాంగ్రెస్ చెప్పిం దని బండి సంజయ్ గుర్తుచేశారు. అంతేకాకుండా దీపావళికి ముందే తెలంగాణలో బాంబులు పేలుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన గుర్తుచేశారు. దీపావళి పండగ పోయి త్వరలోనే సంక్రాంతి పండగ కూడా రాబోతోంది, కానీ కాంగ్రెస్ నేతలు చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ నేతల గురించి అన్ని మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు. బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ హై కమాండ్ ను కలవడంతోనే ఈ కుంభకోణాలు అన్నీ ఏమైపోయాయో ఏమోనని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యం గ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో ప్రస్తుతం ఇద్దరు సీఎంలు ఉన్నారని.. వారిలో ఒకరు రేవంత్ రెడ్డి కాగా మరొకరు కేటీఆర్ అని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. కేటీఆర్ నటన చూసి జనం నవ్వుకుంటు న్నారని అన్నారు.

## నేడు సంగారెడ్డి జైలుకు

# ఈటల,డీకే అరుణ

మెదటిపేజీ తరువాయి

సేకరణకు వెళ్లిన ప్రభుత్వ అధికారులపై గ్రామస్తులు మూకుమ్మడిగా దాడులు జరిపారు. ఈ ఘటనలో గ్రామంలో పలువురుని అరెస్ట్ చేయగా.. కోర్టు వారికి రిమాండ్ విధించింది. కాగా స్థలాభావంతో 16 మందిని సంగారెడ్డి సెంట్రల్ జైలుకు తరలించారు పోలీసులు. వీరందరిని సోమవారం బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ కలవనున్నారు. రేపు ఉదయం జైలుకు వెళ్ళి 16 మందితో ఎంపీలు మూలాఖత్ అయ్యేందుకు అనుమతులు తీసుకున్నట్టు సమాచారం. బలవంతంగా భూములు లాక్కోవడానికి లగచర్ల గ్రామస్తులను ప్రభుత్వం అన్యాయంగా అరెస్ట్ చేసి, భయబ్రాంతులకు గురి చేస్తోందని బీజేపీ నేతలు కాంగ్రెస్ పై తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

## డిసెంబరులో

# బీజేపీ పాదయాత్రలు

మెదటిపేజీ తరువాయి

అవుతోంది. ఇప్పటికే మూసీ నిర్వసితులకు బాసటగా నిలిచేందుకు తెలంగాణ బీజేపీ నేతలు మూసీ పరివాహక ప్రాంతాల వాసులతో పాదయాత్ర, భోజనం, నిద్ర వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఇక నుంచి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సిద్ధం అవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు కాంగ్రెస్ నెరవేర్చలేదని.. తదితర ప్రభుత్వ వైఫల్యాలపై పాదయాత్రలు చేసేందుకు ప్లాన్ రెడీ చేసింది. డిసెంబర్ మొదటి వారం నుంచి నియోజక వర్గాల వారీగా బీజేపీ నేతలు పాదయాత్రలు చేపట్టి.. కాంగ్రెస్ అసత్యాలను ప్రజలకు చూపుతామని ప్రకటించింది. కాగా ఈ పాదయాత్ర కార్యక్రమంపై చర్చించేందుకు సోమవారం నాంపల్లిలోని రాష్ట్ర బీజేపీ ఆఫీసులో ముఖ్య నేతలంతా సమావేశం అవనున్నారు.

## ఢిల్లీ రవాణా శాఖ

# మంత్రి రాజీనామా?

మెదటిపేజీ తరువాయి

కేజ్రీవాల్‌కు లేఖ పంపారు. దిల్లీ ప్రభుత్వం అసంపూర్తి వాగ్దానాలు చేస్తోందని.. రాష్ట్రంలో పార్టీ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోం దని కైలాష్ గహ్లోత్ ఈ లేఖలో ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడమే తన రాజీనామాకు కారణమని పేర్కొన్నారు. ఈ మేరకు కేజ్రీవాల్‌కు లేఖ రాశారు. తన రాజీనామాలో%అ% యమునాను శుభ్రపర చడం, కేజ్రీవాల్ బంగ్లా నిర్మాణం అంశాన్ని కూడా లేవనెత్తారు. గత ఎన్నికల్లో యమునా నదిని శుభ్రం చేస్తామని హామీ ఇచ్చామని, అయితే యమునా నదిని శుభ్రం చేయలేకపోయామని గెహ్లాట్ పేర్కొన్నారు. ఢిల్లీ ప్రభుత్వం కేంద్రంపై పోరాటంలో ఎక్కువ సమయం గడిపితే ఢిల్లీకి నిజమైన పురోగతి ఉండదని ఇప్పుడు స్పష్టమైంది. ఆప్ నుంచి విడిపోవడం తప్ప నాకు వేరే మార్గం లేదు. అందుకే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను." అని కైలాష్ గెహ్లాట్ లేఖలో రాసుకొచ్చారు. కేజ్రీవాల్‌కు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. మంచి రాజకీయ ప్రయాణానికి తోడ్పాటును అందించిన తన పార్టీ సహచరులకు ధన్యవాదాలు తెలిపారు. కాగా.. కైలాష్ గెహ్లాట్ రాజీనామాను ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఆమోదించారు.

## తెలంగాణ సచివాలయం ప్రధాన గేట్లు, రోడ్లలో కీలక మార్పులు

మెదటిపేజీ తరువాయి

బాహుబలి గేటుగా పిలిచే ప్రధాన గేటును పూర్తిగా తొలగించారు. ఈశాన్యం వైపు మరొక గేటు నిర్మిస్తున్నారు. ఇందుకోసం ఇనుప గ్రిల్స్‌ను తీసేశారు. దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో ప్రభుత్వం మార్పులు చేస్తోంది. సచివాలయానికి ప్రస్తుతం నాలుగు వైపులా ప్రధాన గేట్లు ఉన్నాయి. తూర్పు వైపు లుంబనీ పార్క్ ఎదురుగా ఉన్న బాహుబలి గేటు నుంచి కేసీఆర్ రాకపోకలు సాగించేవారు. ఆ గేటు నుంచి సచివాలయం లోపల ప్రధాన ద్వారం వరకు రాకపోకలు కొంతకాలంగా నిలిపివేశారు. ఆ మార్గంలోనే తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు చుట్టూ లాన్, ఫౌంటెయిన్లు ఏర్పాటు చేస్తున్నారు. నైరుతి, ఈశాన్య గేట్లను కలుపుతూ రోడ్డు నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ గేట్లు మార్పు విషయం చర్చనీయాంశమైంది.

## ప్రధాని మోడీకి నైజీరియా రెండో అత్యున్నత పురస్కారం

మెదటిపేజీ తరువాయి

ఉన్నారు. 17 ఏళ్లలో భారత ప్రధాని నైజీరియాలో పర్యటించడం ఇదే తొలి సారి. ఈ పురస్కారాన్ని అందుకున్న రెండో విదేశీ నేతగా మోడీ రికార్డు సృష్టించనున్నారు. బ్రిటన్ మాజీ క్వీన్ ఎలిజబెత్‌కు 1969లో ఈ అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డు స్వీకరించడం గర్వంగా ఉన్నదని, వినమ్రత తో స్వీకరిస్తున్నానని ప్రధాని మోడీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. భారత ప్రజలకు ఈ అవార్డును అంకితమిస్తున్నట్టు ప్రకటించారు. ఈ అవార్డు ఉభయ దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను మరో ఎత్తుకు తీసుకెళు తాయని విశ్వసిస్తున్నట్టు తెలిపారు. నరేంద్రమోడీ అందుకున్న17వ అంత ర్జాతీయ అవార్డు ఇది. నైజీరియా పర్యటన అనంతరం మోడీ బ్రెజిల్ వెళ్ల నున్నారు. ఈ నెల14న డొమినికా దేశం మోడీకి అత్యున్నత పురస్కా రమై న 'డొమినికా అవార్డ్ ఆఫ్ హానర్‌ని అందజేయనున్నట్టు ప్రకటించింది.

### మణిపూర్‌లో తాజా హింసాకాండపై అమిత్‌షా సమీక్ష

**న్యూఢిల్లీ నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో మళ్లీ హింసాత్మక పరిస్థితులు నెలకొనడంతో కేంద్ర అప్రమత్తమైంది. మైతేయ్ తెగకు చెందిన ఆరుగురిని మిలిటెంట్లు ఇటీవల ఊచకోత కోయడం, ఆగ్రహొదగ్రులైన ఆందోళనకారులు శనివారంనాడు పలువురు మణిపూర్ మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై దాడులు, హింసాకాండకు దిగడంతో తాజా పరిస్థితిని కేంద్రం ఆదివారంనాడు సమీక్షించింది. హెూం మంత్రి అమిత్‌షా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి రాష్ట్రంలో శాంతి స్థాపనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. సోమవారం నార్త్ బ్లాక్‌లో సమగ్ర సమీక్షను సైతం హెూం మంత్రి నిర్వహించనున్నారు.

## గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతం..

మెదటిపేజీ తరువాయి

కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పుస్త కాలకు ఏలాం టి అనుమతిం చలేదు. సిట్టింగ్ స్క్వాడ్ బృందం అనుక్షణం నిశితంగా పర్యవేక్షిస్తున్నాయి. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. సెకండ్ సెషన్ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటలవరకు జరి గింది. దూర ప్రాంతా ల నుంచి వచ్చే అభ్యర్థులు కొద్దిగా ఆలస్యం కావడం తో పరుగు పరుగున సమయా నికి పరీక్షా కేంద్రానికి హాజర య్యారు. కొన్నిచోట్ల ఆల స్యంగా పరీక్షా కేంద్రాలకు చేరుకున్న అభ్యర్థులకు అధికారులు అనుమతించ కపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

## జారండ్ ఎన్నికల పచారంలో

# పాల్గొన్న భట్టి విక్రమార్క

**ప్రజాక్షేత్రం వెబ్ డెస్క్ :**

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జారండ్‌లో ఇండియా కూటమి తరపున అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పలు రోడ్ షోలు, ర్యాలీల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జారండ్ ప్రజలకు కూటమికి చెందిన పలు హామీలను ప్రకటించారు. జార?ండ్ లో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ఏడు హామీలు అమలు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ కులాలు, జాతుల జనాభా నిష్పత్తి ప్రకారం రాష్ట్ర సంపదను పంచుతాం అన్నారు. జార?ండ్ లోని అపార ఖనిజ సంపదపై బీజేపీ కన్నేసిందని.. బీజేపీ అధికారంలోకి వస్తే జాతి సంపద మొత్తం... మోడీ మిత్రులకు పంచి పెడతారని వివరించారు. జార?ండ్ భవిష్యత్తు కోసం ఇండియా కుటమిని గెలిపించి.. రాష్ట్రాన్ని కాపాడాలను ప్రజలకు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. కాగా జార?ండ్ లో రెండవ విడత అసెంబ్లీ ఎన్నికలు ఈనెల 20న జరగనున్నాయి.

# వాహన కొనుగోలు దారులకు గుడ్ న్యూస్

మెదటిపేజీ తరువాయి

చేయడం కోసం తమ ప్రభుత్వం చేపట్టిన వివరాలను ఈ సంద ర్భంగా ఆయన వివరించారు.సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అందులోభాగంగా రాష్ట్రం లో రవాణా శాఖ పరంగా మార్పులు, చేర్పులు తీసు కొచ్చి... ప్రజల్లో చైతన్య కలిగించే కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. దేశ రాజధాని ఢిల్లీ మాదిరిగా హైదరాబాద్ మహానగరంలో కాలుష్య రహితంగా ఉంచేందుకు ఈవీ పాలసీ తీసుకొచ్చామని ఆయన స్పష్టం చేశారు.గతంలో 2020 - 2030 ఎలక్ట్రిక్ వెహికిల్ (ఈవీ) పాలసీ తీసుకొచ్చారని చెప్పారు. జీవో నెంబర్ 41 ద్వారా 2026 డిసెంబర్ 31 వరకు ఇది అమలులో ఉంటుందని ఆయన గుర్తు చేశారు. అయితే సోమ వారం నుంచి ఈ జీవో ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల పాలసీ అమ లులోకి వస్తుందన్నారు. ఇక రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలకు పరిమితి అనేది లేదని తెలిపారు. ఇక కాలుష్య రహిత నగరంగా హైదరా బాద్ మార్చాలని ప్రణాళికలు సైతం తీసుకు వచ్చా మన్నారు. హైదరాబాద్‌లో కాలుష్య తీవ్రత 83 ఉంటే.. పఠాన్ చెరువులో 72 ఉందన్నారు. ఆ క్రమంలో కాలుష్యాన్ని తగ్గించా లంటే ఈవీ పై పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని చెప్పారు. హైదరాబాద్ లో ఇప్పుడున్న మూడు వేల బస్సులు స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తేవాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. త్వరలో నగరంలో మొత్తం ఆర్టీసీ బస్సులు నడుస్తాయని చెప్పారు అయితే మరికొంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రావాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు పరిమితి సంఖ్య లోనే ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగిస్తు న్నారన్నారు. ఈవీ వాహనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. వాహనదారులు పొల్యూషన్ టెస్ట్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. దేశంలో లక్ష 50 వేల మంది రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క తెలంగాణలో రోజుకు 20 మంది చనిపోతున్నారని చెప్పారు. రోడ్ సేఫ్టీపై గురువా రెడ్డి సంస్థ లైసెన్స్ ఇచ్చే ముందే అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకుందన్నారు. అలాగే యునిసెఫ్ ద్వారా స్కూళ్లలో రోడ్డు అవేర్‌నెస్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కొత్తగా నియమితులైన వారిని ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పెడుతున్నామన్నారు. రవాణా శాఖకు కొత్త లోగోతోపాటు కొత్త వాహనాలు సైతం వస్తున్నాయన్నారు. రవాణా శాఖలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలకు అనుగుణంగా చార్జింగ్ స్టేషన్స్ ఉంటున్నాయన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలు చొరవ తీసుకొని చార్జింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈవీ వాహనాలకు గతంలో 5 వేల వాహనాలకు టాక్స్ మినహాయింపు ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు లక్షా 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్ట్రేషన్ అయ్యాయన్నారు. ప్రస్తుతం రోజుకు ప్రతి వంద వాహనాలలో 5 ఎలక్ట్రిక్ వాహనాల ఉంటున్నాయన్నారు.వచ్చే 10 రోజుల్లో రవాణా శాఖ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, హైదరాబాద్ పోలీస్‌లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. రవాణా శాఖ ప్రమోషన్లకు వ్యతిరేకం కాదన్నారు. ప్రమోషన్ల ప్రాసెస్ నడుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ఎయిర్ పోర్టు భూ సేకరణకు లైన్

మెదటిపేజీ తరువాయి

నిర్వహించ నుంది. %A%-320 విమానాల సాంకేతికతకు అను గుణంగా, ఎయిర్‌పోర్టు అభివృద్ధి, నిర్మాణం, నిర్వహణ చేపట్టనున్నారు. వరంగల్ వాసుల విమానం కల నెర వేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలో నిర్మించ తలపెట్టిన మామూనూరు విమానాశ్రయానికి భూసేకరణకు కసరత్తు కొలిక్కి వస్తోంది. తొలి దశలో 253 ఎకరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించిన విషయం తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) అధికారులతో గడిచిన కొద్ది నెలలుగా సంప్రదింపులు చేస్తోంది. తాము సూచించిన అదనపు భూమి కేటాయిస్తే నిర్మాణ వ్యవహారాలు మొదలు పెడతామంటూ ఏయిర్ పోర్టు అథారిటీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ప్రస్తుత 1.8 కి.మీ రన్‌వేని 3.9 కి.మీకి విస్తరించడానికి వీలుగా భూ సేకరణ అవసరమని యిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) తన మార్గదర్శకాల్లో పేర్కొంది. ఆపై బోయింగ్ 747 వంటి పెద్ద విమానాలకు కూడా మామునూరు ఎయిర్పోర్ట్ కు రావడానికి వెసులుబాటు దొరుకుతుందని స్పష్టం చేసింది. దీంతో ఏఏఐ సూచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం భూముల సేకరణ పూర్తి చేసి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకి అందించాలని నిర్ణయించింది. విమానాశ్రయ నిర్మాణానికి మొత్తం 950 ఎకరాలు కావాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) పేర్కొంది. మామూనూరులో ఇప్పటికే ఎయిర్ పోర్ట్ స్థలం 693 ఎకరాలుండగా, మరో 253 ఎకరాలను గాడిపల్లి, గుంటూరు పల్లి గ్రామాల నుంచి 197 ఎకరాలు, నక్కలపల్లి గ్రామం నుంచి 149.36 ఎకరాలు, మామునూరు గ్రామం నుంచి 5 ఎకరాలను సేకరించనున్నారు. మొత్తం 233 మంది రైతుల నుంచి భూ సేకరణ చేపట్టనున్నారు. ఇప్పటికే మూడు గ్రామాల్లో రైతులతో సభలు నిర్వహించిన అధికారులు.. వారిని ఒప్పించి భూమిని స్వాధీనం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై రైతుల్లో భిన్నాభిప్రాయాలున్నప్పటికి ఎక్కువ మంది రైతులు సానుకూలతను వ్యక్తం చేస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఈనెలాఖరులోగా భూ సేకరణ ప్రక్రియ దాదాపు స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మార్కెట్ రేటుకు అనుగుణంగానే రైతులకు, నిరాశ్రాయులకు పరిహారం చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం.

### ఆటంకాలు తొలగినట్లే...

ఈ క్రమంలో, 280.30 ఎకరాల భూమి సేకరణ కోసం రూ. 205 కోట్లను రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది. అదనంగా, రన్‌వే విస్తరణ కోసం 253 ఎకరాల భూమిని ఉచితంగా ఏఏ ఐకు అప్పగించేందుకు వరంగల్ జిల్లా కలెక్టర్ అనుమతి ఇచ్చా రు. ఇప్పటికే రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ సంస్థ మామునూరు ఎయిర్ పోర్టు ప్రారంభానికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అందించడంతో ఆటంకాలు తొలగినట్లయింది. ఈ నిర్ణయంతో వరంగల్ ప్రాంతంలో విమాన రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## సాంస్కృతిక సారథి ఛైర్పర్సన్ వెన్నెలకు హార్దిక శుభాకాంక్షలు


- జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్య రాజ్



**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్, 17. (ప్రజాక్షేత్రం)**

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ గా తూప్రాన్ ముద్దు బిడ్డ గద్దర్ అన్న కూతురు వెన్నెల ను నియమించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికిమెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా బుడ్డ భాగ్య రాజ్ మాట్లాడుతూ ఉద్యమ గొంతుకలకు ఊతంగా నిలిచే 'తెలంగాణ సాంస్కృతిక సారథి'కి చైర్పర్సన్గా డాక్టర్ గుమ్మడి వెన్నెల గద్దర్.కూతురుని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు , గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి స్థానిక మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ మరియు కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ తూప్రాన్ ప్రాంతం కావడంతో తూప్రాన్ మండల్ కు ఎంతో గర్వకారణమని, ఒక గుర్తింపు అని తూప్రాన్ మండల ప్రజలంతా ఆనందడోలికల్లో మునిగి తేలుతున్నారని అన్నారు. వెన్నెలకు చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని ఒక ప్రకటనలో కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న సంఘ సేవకులు బండారి గంగాధర్





**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్, 17. (ప్రజాక్షేత్రం)**

నర్సాపూర్ నియోజవర్గం పిల్లుట్ల గ్రామానికి చెందిన జనుముల గణేష్ వాళ్ల బామ్మర్ది కౌడిపల్లి మండల్ గ్రామం" వెలుమ కన్నే భాగవతం లక్ష్మి-వెంకటేశం గార్ల కుమారుడు శ్రీకాంత్ -సహస్ర వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించరు హత్నూర మండల్ కాసాల గ్రామానికి చెందిన ఈ ఎస్ ఐ పోలీస్ యాదన్న ముదిరాజ్ కుమారుని ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరైన సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ ఈ కార్యక్రమంలో బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య గొల్లపల్లి పెద్ద నరసన్న విద్యా కమిటీ మాజీ చైర్మన్ పిల్లి మధు బండారి సాయి కిరణ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబాలకు ఎల్లావేళలా అండగా ఉంటా

- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా





**నర్సాపూర్ నియోజకవర్గ నవంబర్, 17. (ప్రజాక్షేత్రం)**

నర్సాపూర్ నియోజకవర్గ శివ్వంపేట మండలం బిజిలిపురం గ్రామానికి చెందిన డప్పు ఎల్లయ్య అతని భార్య అనారోగ్యం కారణం వల్ల మృతి చెంది న విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకొని, బాధిత కుటుంబానికి పరామర్శించి, ఆర్థిక సాయం నగదు, 5000 వేల రూపాయలు అందజేశారు అదే గ్రామానికి చెందిన కుక్కల వెంకటేష్, అతను నివసిస్తున్న పూరి గుడిసె, ప్రమాదవశాత్తు, కాలిపోవడం వల్ల , అతనిని పరామర్శించి, ఆర్థిక సాయం నగదు, 5000 వేల రూపాయలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, బసంపల్లి రామ గౌడ్, దొడ్ల అశోక్, పోచ గౌడ్, సిహెచ్ పోచయ్య, సీనియర్ నాయకులు ఎండి ఫాజిల్, స్వామి, ఆనంద్, చారి లక్ష్మణ్, బాబు సాయి వంశీ యాదవ్, మురళిపిఎంజి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీ

- మోర్చ చిన్నమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 40మందికి 8వేలు విలువ గల దుప్పట్లు పంపిణీ చేసిన సన్ని



**విశాఖపట్నం, నవంబర్ 17(ప్రజాక్షేత్రం):**

సన్యాసి రావు అమ్మ, చిన్నమ్మ నాల్గవ వర్ధంతి సందర్భంగా 40మంది పేద లకు 8వేలు విలువ గల దుప్పట్లు పంపిణీ చేసిన చిన్నమ్మ వారి కుటుంబ సభ్యులు.ఈ కార్యక్రమంలో చిన్నమ్మ కుటుంబ సభ్యులు భర్త లక్ష్మయ్య, చిన్నారావు-బేబి, పాపారావు - శాంతి టీచర్, బాలామణి టీచర్, సన్ని-అనూష తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీలో చర్చించాలి

- వారి సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా , ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, విష్ణు కుమార్ రాజులకు జర్నలిస్టు సంఘాలు వినతి



**విశాఖపట్నం, నవంబర్ 17(ప్రజాక్షేత్రం):**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలని కోరుతూ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేసారు . ఈ మేరకు సీతంపేటలోని ఆయన నివాసంలోఆదివారం కలసి జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా అసెంబ్లీలో వారి సమస్యలను చర్చించి ప్రత్యేక నిధులు కేటాయించాలని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. జనసేన జిల్లా అధ్యక్షుడు విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేసి డిప్యూటీ ముఖ్యమంత్రి తీసుకొని వెళ్లాలని చర్చించారు. కూటమి ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం జర్నలిస్టులకు 4 సెంట్లు ఉచితంగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని,ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైర్డ్ జర్నలిస్టులకు రూ. 10వేల పెన్షన్ సదుపాయం, కోవిడ్ తో చనిపోయిన జర్నలిస్టులకు రూ.5లక్షల పరిహారం, ప్రెస్ అక్రిడేషన్ల పెంపు, జర్నలిస్టులపై దాడుల నివారణకు హై పవర్ కమిటీలు ఏర్పాటు, ప్రమాద బీమా పునరుద్ధరణ, స్థానిక పత్రికలకు చేయూత తదితర సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర నాయకులు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు నగరంలో అందుబాటులో లేకపోవడంతో ఆయనతో ఫోన్ లో జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడి వినతిపత్రాన్ని పంపారు. సమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే గాజువాక యూనిట్ అధ్యక్షుడు కొయిలాడ పరశురాం,జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎం. కీర్తన్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందు యాదవ్, ఏపీజేయూ జిల్లా కార్యదర్శి ఎం. శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసిలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి.
- జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్



**విశాఖపట్నం, నవంబర్ 17(ప్రజాక్షేత్రం):**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక



( Public Grievance Redressal system-PGRSకార్యక్రమం" 2024 నవంబర్ 18వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు 18 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

## కారు ఉంది కదా అని అడ్డగోలుగా వెళ్లిన వ్యక్తికి షాక్ ఇచ్చిన కేరళ పోలీసులు..

**ప్రజాక్షేత్రం ఇంటర్నెట్ డెస్క్:**

అంబులెన్స్ అంటే ఎటువంటి వాహనమో అందరికీ తెలిసిందే. మనుషుల ప్రాణాలకు అత్యంత ప్రమాదం ఏర్పడినప్పుడు వారిని అందులో తరలిస్తుంటారు. అంబులెన్స్ వస్తుందంటే ఎవరైనా దారిస్తారు. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అనే తేడా లేకుండా ఆ వాహనానికి దారిచ్చేందుకు పక్కకు తప్పుకుంటారు. ఎందుకంటే ఓ ప్రాణాన్ని నిలబెట్టేందుకే అది వెళ్తుందని తెలుసు కాబట్టి. కానీ కొంత మంది మూరులు మాత్రం.. అలాంటివి ఏమీ తమకు పట్టనట్లు జాలీకి రోడ్డుపై వెళ్తుంటారు. కనీసం వెనక వచ్చే వాహనం ఏంటి, ఏ పరిస్థితుల్లో వెళ్తోందనే విషయాలు వారికి పట్టవు. అలా ప్రవర్తించిన వ్యక్తికి షాక్ ఇచ్చారు కేరళ పోలీసులు. కేరళలో అనారోగ్యానికి గురైన ఓ వ్యక్తి ప్రాణాలు నిల బెట్టేందుకు అంబులెన్స్లో అతన్ని హుటాహుటిన ఆస్పత్రికి తరలిస్తున్నారు. రోడ్డుపై అన్ని వాహనాలూ అంబులెన్స్కి దారిచ్చాయి. అయితే ఓ కారు యజమాని మాత్రం అంబులెన్స్ డ్రైవర్కు చుక్కలు చూపించాడు. తన కారు వెనకాల ఉన్న అంబులెన్స్కు దారి ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెట్టాడు. అంబులెన్స్ డ్రైవర్ సైరన్ మోగిస్తూ, హారన్ కొడుతూ పక్కకు వెళ్లమని ఎంత సిగ్నల్ ఇచ్చినా కారు యజమాని మాత్రం లెక్కచేయలేదు. దాదాపు రెండు కిలోమీటర్ల మేర దారివ్వకుండా ఇబ్బంది పెట్టాడు. దీంతో అంబులెన్స్లోని ఓ వ్యక్తి.. కారు డ్రైవర్ చేస్తున్న తతంగాన్ని మొత్తం వీడియో తీశాడు. అనంతరం సోషల్ మీడియాలో పోస్టు చేశాడు.అయితే ఈ వీడియో కాస్త తెగ వైరల్గా మారింది. కనికరం లేకుండా మనిషి అనే వాడు ఎవరైనా సరే ఇలా చేస్తారా అంటూ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేశారు.అత్యవసరంగా వెళ్తున్న వాహనానికి దారివ్వకుండా ఈ పిచ్చి పని ఏంటి అంటూ అతడిపై మండిపడ్డారు. ఈ వీడియో కాస్త కేరళ పోలీసులు దృష్టికి వెళ్లింది. వెంటనే స్పందించిన పోలీసులు కారు యజమాని గురించి ఆరా తీశారు. చివరికి అతను ఎవరు, ఎక్కడ నివసిస్తారనే విషయాన్ని వాహనం నంబర్ ద్వారా సాధించారు. అనంతరం అతడి ఇంటికి వెళ్లి భారీ షాక్ ఇచ్చారు. అంబులెన్స్కి దారివ్వపోవడానికి గల కారణాలను అడిగారు. పొంతన లేని సమాధానాలు చెప్పడంతో ఆగ్రహించారు. రూ.2.5లక్షల జరి మా నాతోపాటు లైసెన్స్ రద్దు చేశారు. ఈ వార్త కాస్త సోషల్ మీడియాలో ఇప్పుడు చక్కర్లు కొడుతోంది. కారు ఓనర్ చేసిన పనికి తగిన శాస్తి జరిగిందంటూ పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేరళ పోలీసులు తీసుకున్న చర్యలకు అభినందిస్తున్నారు.




# బలవంత్ రెడ్డికు మాతృవియోగం

**పెద్దేముల్ నవంబర్ 17(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల పరిధిలోని మారేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బలవంత్ రెడ్డి మాతృమూర్తి పట్లోట్ల పద్మమ్మ, గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి, బలవంత్ రెడ్డి తల్లి పార్థివ దేహానికి నివాళులర్పిస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు బలవంత్ రెడ్డితో మాట్లాడి.. మనోధైర్యాన్ని కల్పించారు. ఎల్లప్పుడు మీ కుటుంబానికి అండగా ఉంటా నని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనుక.. మాజీ




జెడ్పిటిసి ధారాసింగ్, నారాయణరెడ్డి, యువ నాయకులు మైపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి, మల్లేశం, బాల్ రెడ్డి, డివై నర్సింలు, తదితరులు ఉన్నారు.



భీంగల్ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**భీంగల్ నవంబర్: 17(ప్రజాక్షేత్రం):**

బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో భీంగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు సిహెచ్ గంగాధర్ (6 వార్డు),బోర్ లింగం(2వ వార్డు),గ్రామ కమిటీ అధ్యక్షుడు చెవ్వ అశోక్, సొసైటీ డైరెక్టర్ దశ గౌడ్, మాజీ సర్పంచ్ బాలగంగాధర్,అక్రమ్, ఇక్రమ్,కోఆప్షన్ మెంబర్ అజ్మతుల్లా తదితరులు కాంగ్రెస్ పార్టిలో చేరడం జరిగింది. వీరందరికీ ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న సేవలు, అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వాన్ని బలపరచి బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టిని మరింత బలోపేతం చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు చేరినవారు తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో దొంగల బీభత్సం

- ఎవరూ లేని సమయం చూసి దుండగులు చోరీ.
- 12 తులాల బంగారం 30 తులాల వెండి 30 వేల రూపాయలు అపహరణ.
- రోజురోజుకి పెరుగుతున్న దొంగతనాలు.



**నిజామాబాద్ నవంబర్:17(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటాఆర్మూర్ లో శనివారం అర్ధరాత్రి సయ్యద్ మహమ్మద్ హుస్సేన్ ఇంటి తలుపులు పగలగొట్టి దొంగలు ఇంట్లోకి చొరబడి 12 తులాల బంగారం,30 తులాల వెండి,30 వేల రూపాయల నగదు దొంగలు అపహరించారు.విషయం తెలుసుకున్న బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
సోమవారం 18 నవంబర్ 2024

# డిజిటల్ మీడియా ప్రజల పక్షాన నిలబడాలి

- ప్రజల్లో ఉమ్మడి రాజకీయ చైతన్యాన్ని పెంచాలి
- డీఎంజేయూ ఆవిర్భావ సభలో ప్రముఖ జర్నలిస్ట్ పాశం యాదగిరి
- మహబూబాబాద్‌లో ఆవిర్భావ సభ,జెండా ఆవిష్కరణ



**మహబూబాబాద్ నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

డిజిటల్ మీడియా ప్రజల పక్షాన నిలబడి పేద ప్రజల బతుకు జీవితాలను వెలికి తీయాలని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుప్రభ కాన్ఫరెన్స్ హాల్లో డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ (డి ఎం జే యూ) జెండా



ఆవిష్కరణ ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి చేయగా అనంతరం ఆవిర్భావ సభ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన యాదగిరి, కరుణాకర్ రెడ్డి లు మాట్లాడుతూ... మీడియా అంటే గుత్తాధిపత్యం లో నడుస్తున్న వ్యవస్థ అని దానికి భిన్నంగా సోషల్ మీడియా కామన్ మ్యాన్ సామాన్యుల జీవితాలను చూపించాలన్నారు. సమాజాన్ని చైతన్యం చేయడంలో డిజిటల్ మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు. జర్నలిజంకి కేంద్ర బిందువు విమర్శాత్మకమైనటువంటి ఆలోచనే పేదోడి గొంతుకగా డిజిటల్ మీడియా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానుకోట సీనియర్ జర్నలిస్టు కల్లూరి ప్రభాకర్, యూనియన్ వ్యవస్థాపకులు ఎంపెల్లి ముత్తేష్, జాతీయ గౌరవాధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్ర ప్రసాద్, జాతీయ నేత చందా శ్రీనివాస్(సిఎస్ రావు), ఆంధ్రప్రదేశ్ నాయకులు సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కడమంచి చెన్నయ్య, కేతోజు వెంకటాచారి, మంద వేణుగోపాల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్ణ కుమార్,గుడాల సునీల్ చంద్ర, రాష్ట్ర నాయకులు యార సాంబయ్య, స్థానిక నాయకులు లక్ష్మయ్య, అమీర్, యాకాంతం, కిషన్ రావు, శ్రీనివాస్, నరేందర్ తోపాటు ఆయా జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పేటలో విభేదాలు

**అశ్వరావుపేట నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

నియోజవర్గంలో బీఆర్ఎస్ లో ముఖ్య నాయకుల్లో అంతర్గత విభేదాలు ఆదివారం బయటపడ్డాయి. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మండలంలోని మందలపల్లి గ్రామంలోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన కొనసాగుతున్న బీఆర్ఎస్ పార్టీపై, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావులపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే మెచా నాగేశ్వరరావు వలన నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీకి ఒరిగింది ఏమీ లేదని అన్నారు. శనివారం మండలంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి కనీసం తనకు సమాచారం కూడా ఇవ్వలేదని, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు పదవి అనుభవిస్తున్న రేగా కాంతారావు G పదవి ఎలా చేపట్టాలో నేర్చుకోవాలని విమర్శించారు.ఒక జిల్లా అధ్యక్షుడు ఏదైనా నియోజకవర్గానికి వస్తున్నప్పుడు ఆ నియోజకవర్గంలో ఉన్న ముఖ్య నాయకులు అందరికీ సమాచారం ఇచ్చి రావాలని, కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలో పార్టీ మీటింగ్ లు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. కనీసం ఈ నాయకులకు కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకతను ఎలా క్యాచ్ చేసుకోవాలో కూడా తెలియదని, ప్రజల్లో సమావేశాలు పెడితే పార్టీకి మైలేజ్ వస్తుంది కానీ అడవిలో, తోటల్లో పెడితే ఏమీ ఒరగదని అన్నారు. మెచ్చా నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, కేంద్ర నిధులు ఇక్కడికి రావడంతో ఆ నిధులతో మెచ్చ నాగేశ్వరరావు ఇక్కడ బిల్డప్ ఇచ్చారని ఆరోపించారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాను ప్రచారం చేయకపోతే మెచ్చా నాగేశ్వరరావుకు కనీసం డిపాజిట్లు



కూడా వచ్చేవి కావని, నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో తిరగకుండా, టీవీల్లో, పేపర్లో వచ్చినవి చదువుతూ తోటలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఆ సమావేశాల్లో కనీసం పార్టీ జెండాలు కూడా పెట్టకపోవడం బాధాకరమని అన్నారు. రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు వలన నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పరువు పోతుందని, ఈయనకు నియోజకవర్గ ఇన్చార్జి పదవి ఇవ్వకపోయినా ఇన్చార్జ్ అని చెప్పు కుంటూ బిల్డప్ ఇస్తున్నారని, రేగా కాంతారావు జిల్లా ఇన్చార్జీగా ఉంటూ ఇద్దరు కలిసి పార్టీని సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. తనను శనివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి ఎందుకు పిలవలేదని, రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ తనని ఏమైనా పార్టీకి దూరంగా పెట్టిందా? అన్న సమాధానం ఈ ఇద్దరి నాయకులు చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించకపోతే రానున్న రోజుల్లో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరించారు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం తాటి వెంకటేశ్వర్లు మీడియా సమావేశంతో పార్టీలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయని చెప్పుకోవాలి.

# సీఎం రేవంత్ రెడ్డిపై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

**ఢిల్లీ నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

కొడంగల్ నియోజకవర్గంలో వికారాబాద్ జిల్లా, లగచర్ల గ్రామ ఘటనపై ప్రజా సంఘాలు సీరియస్ అయ్యాయి. ఢిల్లీలో లగచర్ల బాధితులకు మద్దతుగా ప్రజాసంఘాల నేతలు నిలిచారు. లగచర్ల ఘటనపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ప్రజా సంఘాలు ఫిర్యాదు చేశాయి. లగచర్ల ఘటనపై తక్షణమే విచారణ జరిపించాలని ప్రజాసంఘాలు కోరాయి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా బాధిత కుటుంబాలను యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలని ప్రజాసంఘాలు ఫిర్యాదులో పేర్కొన్నాయి. ఫార్మా కంపెనీ విషయంలో పోలీసులు ప్రవర్తన, బలవంతపు భూసేకరణ చేస్తూ ప్రాథమిక హక్కులను హరిస్తున్నారని ప్రజా సంఘాల నేతలు తాజాగా జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబాలకు, వ్యక్తులకు తక్షణ సహాయం



అందించి రక్షణ కల్పించాలని, ఇంతంటి అఘాయిత్యానికి పాల్పడ్డ సంబంధిత పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నేతలు కమిషన్‌ను కోరారు. అదేవిధంగా అమాయక గిరిజనులను జైలుకి పంపారని, బీజేపీ రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షుడు డా కళ్యాణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

# ఇచ్చినమాట నిలబెట్టుకొని వర్గీకరణ అమలు చేయాలి

**ఆదిలాబాద్ టౌన్ నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామని మాట ఇచ్చి తప్పడం వలన మాదిగ ఉపకులాలకు రావలసిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందక ఉద్యోగ విద్య రంగంలో తీవ్ర నష్టం జరుగుతుందని మాదిగ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ అన్నారు.కావున శాసనసభలో ఇచ్చిన మాటకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని బీసీ సంఘ భవనంలో మాదిగ ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగు గంగయ్య మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాదిగ ఉపకులాల ఉద్యోగుల సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాట్లాడుతూ.. సుదీర్ఘంగా 30 సంవత్సరాలలో ఎన్నో పోరాటాలు త్యాగాలు ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇకనైనా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో



ఉద్యమాన్ని ఉధృతం చేసి వర్గీకరణ అమలు చేసుకునేంతవరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సదస్సులో మాదిగ ఉద్యోగుల రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉప్పరి పల్లి నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరు శంకర్, తరుడి వసంత్, సాంబశివరావు, సీనియర్ నాయకులు, సందూరి వినయ్ సాగర్, గుర్రాల ఆశన్న, కొప్పర్తి రాజన్న, కూడాల నరసయ్య, అగ్గిమల్ల భూమన్న, ఆరెపల్లి గణేష్ , చందల వెంకటేష్, సొన్న సుధాకర్, దుమల శివ, రాజు, జిల్లా పెల్లి రమేష్, శ్రీకర్, మనోజ్ పాల్గొన్నారు.

## ఘనంగా వనసమారాధన



**దమ్మపేట నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు హాజరయ్యారు. అనంతరం సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణ సోదరులంతా ఐకమత్యంగా వుండి రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని తెలిపారు.

## రహదారి కోసం గిరిజనులు నిరసన



**చంద్రుగొండ నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

మండలం కేంద్రంలోని మద్దుకూరు గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులు ఆదివారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ.. తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. విషయాన్ని ప్రభుత్వ అధికారులకు వివరించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల గారిని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గారు, మరియు మండల రైతులు



**అన్నపురెడ్డిపల్లి నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ లో సాగు భూములు పోగొట్టుకున్న అన్నపురెడ్డిపల్లి మండల రైతులకు 12 కోట్ల పైన చిల్లర నష్టపరిహారం రావాల్సి ఉంది ఇంకా రాకపోవడంతో భూమిని సాగు చేసుకోలేక, నష్టపరిహారం రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు, పరిష్కారం కోసం అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ గారు, మన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌ. శ్రీ తుమ్మల నాగేశ్వరావు గారి వద్దకు రైతులతో వెళ్లి సమస్య గురించి పూర్తిగా వివరించి వినతి పత్రం అందించడం జరిగింది.త్వరలోనే ఈ సమస్యకి పరిష్కారం చేస్తామని, మండల అధ్యక్షులు వనమా గాంధీ గారికి చెప్పడం జరిగింది.. వీరితో పాటు యాదల వెంకన్న ఇస్లావత్ మనోజ్‌పలాగని నాగేశ్వరావు బానోత్ భాను చందర్ లాకావత్ చేన్నారావు ,పాల్గొన్నారు.






## హలో శుభోదయం పర్యటనలో ఎమ్మెల్యే జారె

**దమ్మపేట నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

మండలం రాచూరుపల్లి, మల్కారం పంచాయతీలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారుహలో శుభోదయం కార్యక్రమం నిర్వహించి విస్తృతంగా పర్యటించి ప్రతివీధి తిరుగుతూ స్థానికంగా ఉన్న సమస్యలు స్వయంగా గమనిస్తూ పరిస్కారం అయ్యే సమస్యలు వెంటనే పరిస్కారించాలని అధికారులను చరవాణిలో ఆదేశించారు. అలాగే గ్రామస్తులను పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు రాచూరుపల్లి గ్రామంలో గతంలో ప్రమాదవశాత్తు క్రీడాకారుడు కోర్స నాగరాజు గారు కాలు కోల్పోగా నాలుగు లక్షలు విలువైన రోబోటిక్ కృత్రిమకాలు ఏర్పాటు చేపించి గతవారం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో అమర్చేలా కృషిచేసారు. ఈ రోజు నాగరాజు గారి ఇంటికి వెళ్లిన సందర్భంలో కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నాగరాజు కు భవిష్యత్లో అండగా నిలబడతానన్నారు గతంలోలాగా యదాతదంగా ఆటల్లో పాల్గొనటానికి అండగా ఉంటానన్నారు. జాతీయ స్థాయిలో ఆడటానికి తోడ్పాటు అందిస్తానన్నారు ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలం కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## ఏలూరులో భద్రాద్రి జిల్లా వాసి మృతి



**అశ్వరావుపేట నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

అశ్వరావుపేట మండలం వినాయకపురం గ్రామానికి చెందిన యువకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు రైల్వే స్టేషన్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే అధికారులు గ్రామానికి సమాచారం అందించారు. అయితే అతను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నటి కస్తూరికి 12 రోజుల రిమాండ్..



**హైదరాబాద్ నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

తమిళనాడులో స్థిరపడ్డ తెలుగువారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో సినీ నటి కస్తూరిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసు విచారించిన ఎగ్మోర్ మెట్రోపాలిటన్ న్యాయస్థానం 12 రోజుల పాటు ఆమెకు రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆమెను పుళల్ కేంద్ర కారాగారానికి తరలించారు.

## గ్రూప్ -3 పరీక్షకు కుమారుడితో అభ్యర్థి..

- బాబుని చూసుకున్న ఏఎస్ఐ



**ఆర్మూర్ నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

పట్టణంలో మామిడిపల్లి సెంట్ పాల్ హైస్కూల్లో ఆదివారం జరుగుతున్న గ్రూప్ 3 ఎగ్జామ్ రాయటానికి ఒక మహిళ ఆమె కుమారుని తీసుకొని ఎగ్జామ్ రాయటానికి ఎగ్జామ్స్ సెంటర్ కు వచ్చింది. ఆమె బంధువులు ఎవరు లేనందున బాబుని ఎగ్జామ్ హాల్ లోనికి అనుమతించలేదు. అక్కడ డ్యూటీలో ఉన్న స్థానిక ఏఎస్ఐ సలీం బాబు తండ్రి వచ్చేవరకు అతని వద్ద ఉంచుకున్నాడు. పోలీస్ యొక్క సేవాభావానికి పరీక్ష రావడానికి వచ్చిన పలువురు కృతజ్ఞతలు తెలిపారు.